విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 12, అక్టోబరు 2024 | 8 పేజీలు

ఉదయగిరి ఎల్లమ్మ దేవాలయంలో లక్షకుంకుమార్చన

-5లో

రాయచోటికి రైలు కూత వినిపించేనా?

- చేసింది కొంత
..చేయాల్సింది కొండంత..

విశాలాంధ్ర-రాయచోటి : కడప-రాయచోటి- మదనపల్లె- బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలోనైనా రాయచోటి పట్టణానికి రైల్వే లైన్ పూర్తి చేసి రైలు కూత వినిపించేనా అని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. బెంగళూరు రైలు మార్గంపై సిఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రాయలసీమ ప్రాంత రైతులు, వినియోగ దారులు, అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్‌లో కడప- రాయచోటి- మదనపల్లె- బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలుమార్గం మంజూరు అయింది. రైలు మార్గం పొడవు 255.40 కిలోమీటర్లని, అందులో 205 కిలోమీటర్లు దూరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, 50 కిలో మీటర్లు దూరం కర్ణాటక రాష్ట్రంలోనూ ఉంది. ఈ ప్రాజెక్టు కోసం నిధులలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే షరతులతో మంజూరైంది. 2008-09 సంవత్సరం అంచనాల మేరకు ప్రాజెక్టు వ్యయం రూ. 3038 కోట్లుతో 2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకు స్థాపన చేశారు. నాలుగు దశల్లో ప్రాజెక్టు పని పూర్తి చేయాలని నిబంధనలు ప్రవేశపెట్టారు. మొదటి దశలో కడప నుండి పెండ్లిమర్రి వరకు, రెండవ దశలో పెండ్లిమర్రి నుండి లక్కిరెడ్డిపల్లె - రాయచోటి- వాల్మీకిపురం- వాయల్పాడు - మదనపల్లె సరిహద్దు అయిన ముల్బాగల్ వరకు, నాల్గవ దశలో కర్ణాటకలోని ముల్బాగల్ నుండి కోలార్ వరకు నిర్మాణం పూర్తి అయ్యే విధంగా రూపకల్పన చేశారు. ఇందులో మొదటి దశ కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.80 కిలో మీటర్ల దూరం పని పూర్తి చేశారు. ఇప్పటికీ కేవలం రూ.351కోట్లు ఖర్చు మాత్రమే చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటాగా గత కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలు రూ 132.39 కోట్లు మాత్రమే చెల్లించారు. రాష్ట్రంలో 2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన నిధులు చెల్లించని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపి వేశారు. పుండు మీద కారం చల్లినట్లు ఈ రైల్వే లైన్ వద్దని దానికి బదులుగా ముద్దనూరు - పులివెందుల - ముదిగుబ్బ నూతన రైల్వే లైన్ మంజూరు చేయమని వైసీపీ ప్రభుత్వం 2021 జూలై 17వ తేదిన లేఖ రాయడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం ప్రగతి నిరోధక చర్య చేపట్టిందని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆశయానికి తూట్లు పొడిచారు. వైసిపి కొత్త ప్రాజెక్టును మంజూరు చేయమని కోరాలే -3లో

ఆడపిల్లల్ని చదివిద్దాం.. భవిష్యతుకు పునాదులు వేద్దాం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : ఆడపిల్లల్ని చదివిద్దాం, భావిత రాల ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ మరియు విద్యా శాఖల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతను సాధించాలంటే అమ్మాయిలందరికీ చదువుకునే అవకాశం కల్పించాలని, సమా జంలో అమ్మాయిలు చదువుకుంటే భవిష్యత్తులో సమాజాలను పురోగతివైపు నడిపించడంలో వారే కీలక పాత్ర పోషిస్తార న్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రతి అమ్మాయి చదువుకునే విధంగా అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఆడపిల్లల పాత్రను గుర్తించేందుకు ఆడపిల్లలను రక్షించేందుకు ప్రధానమంత్రి మోడీ "బేటి బచావో బేటి పడావో" అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహాలను రూపు మాపేందుకు అధికారులు అన్ని విధాల కృషి చేస్తున్నారన్నారు. బాల్య వివాహాలు అరికట్టే ప్రక్రియలో -2లో

పెత్తందారుల వ్యవస్థ పోవాలి

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి
- బ్రహ్మసాగర్ ఆయకట్టు కింద పంట కాలువలు నిర్మాణాలు పూర్తి చేయాలి :సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : రాష్ట్రంలో పెత్తందారుల వ్యవస్థ పోవాలని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని పంట కాలాలను పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి మఠం భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమావేశంలో ముఖ్య అతిథు లుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రప్రభుత్వం నిరు ద్యోగ యువతపై దృష్టి పెట్టకపోవడం రోజుకు రోజుకు నిరుద్యోగ సమస్యలు పెరుగుతున్నాయని ఉద్యోగ ఉపాధి ప్రభుత్వాలు నోరు మెదపక పోవడం నిరుద్యోగ యువత పెత్తందారుల చేతిలో నలిగిపోతు న్నారని పెత్తందారుల వ్యవస్థ అంతం కావాలని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుండగా వారిపై తప్పుడు కేసులను బనాయించి జైలుకు పంపించడం పార్టీలకు తగదని ఆయన పేర్కొన్నారు. కేంద్రం మూడుసార్లు అధికారంలోకి రావడంతో నిరుద్యోగ యువతకు ఉపాధి కరువైందని రాష్ట్ర ప్రభుత్వాలు యువతపై కూడా దృష్టి పెట్టకపోవడం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు లేవని రాష్ట్రాలలో భూకబ్జాలు చెలివిడిగా జరుగుతున్నాయని పేదవానికి సెంటు స్థలం కూడా లేకపోవడం పేదవాడికి ఇల్లు కోసం భారతకమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన -3లో

ధరలు నియంత్రణలో..

ప్రభుత్వం విఫలం

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని వైఎస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కాలేజీ నాలుగు రోడ్ల కూడలిలో వైసీపీ ప్రభుత్వంలో మరియు కూటమి ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర వస్తువుల ధరల -4లో

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

విశాలాంధ్ర-రాయచోటి : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణతో ఆదిపరాశక్తి గా నిలిచిన దుర్గమ్మ ప్రజలకు సదా స్ఫూర్తిని స్తుందని తెలిపారు. పురాణాల ప్రకారం లోక మాత, ఆదిపరాశక్తి మహిషాసురుని అంత మొందించింది విజయదశమి రోజు నేనని అందుకే విజయదశమి రోజున విజయానికి స్ఫూర్తిగా నవ రాత్రులు అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోం దన్నా రు. ఈ విజయదశమి ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు నింపాల ని, వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో రైతులు,ప్రజలు సుభిక్షం గా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజలకు రమేష్ కుమార్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో టిడిపి యువ నాయకుడు కడపన యోగానంద రెడ్డి అనంతపురంలోని ప్రముఖ కిమ్స్ సవేరా హాస్పటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గుండె వైద్యపరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని టిడిపి వేముల మండల ఇన్చార్జి మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిలు ప్రారంభించారు. శిబిరంలో మొత్తం 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరికి బి.పి , ఇ.సీ.జీ, 2డి-ఎకో, 2డి స్కానింగ్ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వీరిలో ఆరోగ్యం సమస్యలు ఎక్కువ ఉన్న వారిని అనంతపురంలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ కు ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నట్టు డాక్టర్ రామ్ కుమార్ తెలిపారు. అనంతరం టిడిపి వేముల మండలం ఇంచార్జ్ మా రెడ్డి జోగి రెడ్డి టిడిపి పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కిమ్స్ సవేరా హాస్పిటల్ వారు వారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నల్లపురెడ్డి పల్లె టిడిపి నాయకులు నంద్యాల జయరామి రెడ్డి టీడీపీ యువ నాయకుడు కడపన యోగానంద రెడ్డికి మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కోనా హరికృష్ణ జయ రాంరెడ్డి, మస్తాన్, శివగంగాధర, ఓబులేసు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రి పురంలో శుక్రవారం శ్రీవారి రథోత్సవం వైభ వంగా నిర్వహించారు. దసరా వేడుకలను పుర స్కరిం చుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన మహిళల కోలాటం అలరించింది. అలాగే వివిధ రకాల విచిత్ర వేషధరాలను కూడా ఆకట్టుకున్నాయి. భక్తులు తొక్కి సలాటకు గురికాకుండా నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి అన్న ప్రదాలను అందజేశారు.

...పునాదులు వేద్దాం

(మొదటి పేజీ తరువాయి) అధికారులకు ఎవరైనా భంగం కలిగిస్తే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సంరక్షణ కార్యదర్శులు కలిసికట్టుగా పనిచేసి అన్నమయ్య జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చి దిద్దాలని కోరారు. అనంతరం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారత అధికారి శ్రీమతి రమాదేవి మాట్లాడుతూ... అంతర్జాతీయ బాలిక దినోత్సవం లో భాగంగా కిషోర బాలికలను అంగన్వాడి కేంద్ర పరిధిలో గుర్తించి వారికి మరి యు వారి కుటుంబ సభ్యులకు బాల్య వివాహాల పట్ల, బాలిక విద్య యొక్క ప్రముఖ్యతను తెలియచేయాలని సిబ్బందిని కోరారు. అనం తరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాల్యవివాహాలు నిలుపుదల చేయుటలో కృషి చేసిన అధికారులకు మరియు సిబ్బం దికి జిల్లా కలెక్టర్ మొమెంటోలను అందించి గౌరవించారు. ఈ కార్య క్రమంలో కొండయ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై సందేహాలను నివృత్తి చేయండి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఈవీఎంల నిర్వహణపై నెలకొన్న అనేక అనుమానాలు తలెత్తినప్పుడు వాటి సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అనేక రాజకీయ పార్టీలు,అనేక మంది రాజకీయ నాయకులు,అనేకమంది మేధా వులు, మెజారిటీ ప్రజ లు ఈవీఎం ల మీద అనుమానాలు ,సందేహాలు వ్య క్తం చేస్తూ వుంటే ఎన్నికల కమిషన్ ఈవీఎంలే వుండాలని పంతానికి, పట్టింపుకు పోవడం దురదృష్టకరమన్నారు. బ్రిటన్, జర్మనీ, జపాన్, మలేసియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్,కెనడా,ఫిన్లాండ్,ఐర్లాండ్,ఇటలీ,నెదర్లాండ్స్ ,నార్వే,పాకిస్థాన్,స్పెయిన్,స్వీడన్ లాంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామిక దేశాలన్నీ ఈవీఎంల బదులు పేపర్ బాలెట్ నే వాడు తున్నాయన్నారు. బంగ్లాదేశ్, జర్మనీ,ఫిన్లాండ్, ఐర్లాం డ్, కజకిస్థాన్,నెదర్లాండ్స్ తదితర దేశాలు కొన్నాళ్ళు ఈవీఎంలు వాడి,తర్వాత విరమించుకుని పేపర్ బాలెట్ వాడుతున్నాయని మనదేశం లో 2004 వరకు పేపర్ బాలెట్ వినియోగించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పుడు కూడా పేపర్ బ్యాలెట్టే వాడుచున్నామ మన్నారు. బిజెపి అగ్రనేత అద్వానీ, సుబ్రమణ్య స్వామి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, తదితర నాయకులందరూ ఏదో ఒక సమయంలో ఈవీఎం లపై అనుమా నాలు వ్యక్తం చేసినవారే అన్నారు. వ్యయ ప్రయా సలు తక్కువగా వుండడం,కౌంటింగ్ సులభం, కౌంటింగ్ త్వరితం, చెల్లని ఓట్లు లేకపోవడం ఇలాం టి ప్రయోజనాలు ఈవీఎంల ద్వారా వుండేది నిజమేని, కానీ అసలయింది లేదే! అదే విశ్వసనీయత.అది లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థమే లేదన్నారు. కాబట్టి భవిష్యత్తులో జరగబోవు ఎన్నికల్లో %జుఎవీ% ల స్థానం లో పేపర్ బాలేట్ వాడడమా లేక ఈవీఎంల లోవున్న స్లిప్పులు ఓటర్ చేతిలోకి వచ్చి ఓటరు బాక్స్ లో వేసేవిధంగా లోమార్పులు తెచ్చేవిధంగా కృషి చేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేసినట్లు వెల్లడించారు.

డ్రగ్స్ వద్దు.. ఉద్యోగాలు ముద్దు

ఇండియన్ యూత్ కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇండియన్ యూత్ కాంగ్రెస్ ముద్రించిన 'నౌక్రీ దో, నషా నహీ' పోస్టర్లను శుక్రవారం కడప నగరంలోని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ అధ్యక్షతన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాల విషయం గాలికి వదిలేసి కేవలం మదకద్రవ్యాలు, డ్రగ్స్ను ఏరులై పారేటట్లు చేస్తు యువతను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వ్యాపారానికి వ్యతిరేకంగా డ్రగ్స్ వద్దు ఉద్యోగం ముద్దు అని ఇండియన్ యూత్ కాంగ్రెస్ నిర్వహించిన దేశవ్యాప్త క్యాంపైన్లో యువత గళాన్ని వినిపించి బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మోడీ సర్కార్ నిరుద్యోగుల పట్ల అవలం బిస్తున్నటువంటి మొండి వైఖరిని నిరసిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాం డ్ చేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయంలో విఫలమైన బిజెపి ప్రభుత్వాన్ని ఎండ కొడుతూ జరగబోయే నౌకరీ దేవ్ నాషా నహి చలో ఢిల్లీ కార్యక్రమానికి అధిక యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, కమలాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శివప్రసాద్, జమ్మలమడుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంధం సునీల్ కుమార్, సాయి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నేరవేర్చలేని కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర -వేముల : ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దా నాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నేరవేర్చక పోవడం దారుణ మని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ములం రెడ్డి ధృవకుమార్ రెడ్డి అన్నారు. శు క్రవారం వేముల గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల కలిసి కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై పులివెందుల ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో నిలిచి పోయిన అభివృద్ధి పనులను కూడ వేగవంతం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పులివెందుల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగే విధంగా టిడిపి నేతలు కూడ దృష్టి పెట్టాలి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గత పూర్వ వైభవం వచ్చేం దుకు కాంగ్రెస్ నేతలు అందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న వైపాళ్యాల ను ప్రజలకు తెలియ జేసి వారిని చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తం గా కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దా నాలను నేర వేర్చక పోతే ప్రజలతో కలిసి టిడిపి, బిజెపి పార్టీ కార్యాలయంలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి,కడప జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికు లుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల నాయకులు మాబు,సాధకభి పాల్గొన్నారు.

వికలాంగులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జ్యేష్టపుత్రుడు వైయస్ విక్రాంత్ రెడ్డి 12వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో శు క్రవారం ఎంపీ అవినాష్‌రెడ్డి అభిమానసులు సమకూర్చిన దస్తులను సుమారు 30 మంది వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తన సొంత నిధులతో పులివెందుల నియోజకవర్గంలో నడవలేని దివ్యాంగులకు 100 మందికి పైగా కోటి రూపాయలు ఖర్చుపెట్టి ముడుచక్రాల స్కూటీలను అందించారని, జిల్లావ్యాప్తంగా అలింకో ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు సహాయ పరికరాలు విస్తృతంగా పంపిణీ చేశారని, రాజకీయాలక తీతంగా దివ్యాంగులందరికీ చేయూతనందిం చారని, ఆయన కుమారుడిని ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ మనసా వాచా కర్మణా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, గోటూ రు చిన్నప్ప, పౌరసరఫరాల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హాలు గంగాధర రెడ్డి, ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి రమణారెడ్డి,హరి,కౌన్సిలర్ కోడి రమణ, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ సమీవుల్లా, యూత్ లీడర్ కనక, వికలాంగుల సంఘ నాయకులు వెంకటసుబ్బయ్య, సునీ ల్, బషీర్ ,వేణు ,మహమ్మద్ పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి కవచం, కన్నులు బహుకరణ

విశాలాంధ్ర - చెన్నూరు : స్థానిక శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి) ఆలయంలో ని అమ్మవారికి 2.5కేజీల వెండి కవచం, అమ్మవారికి బంగారు కన్నులు సమ ర్పించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పెడబల్లె వీరారెడ్డి తెలిపారు. చెన్నూరుకు చెందిన చల్లా యశోదమ్మ, సుబ్బారెడ్డి కుమారులు చల్లా శ్రీహరి రెడ్డి వారి ధర్మపత్ని శ్రీలక్ష్మి, రెండవ కుమారుడు చల్లా చంద్ర శేఖర్ రెడ్డి వారి ధర్మపత్ని రాధిక మరియు వారి కుటుంబ సభ్యులు సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ నిర్వాహ కులు మాట్లాడుతూ అమ్మవారికి దాదాపుగా 2,50,000 విలువగల వెండి బంగారు వస్తువులు సమర్పించడం జరిగిందన్నారు. ఇలా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించడం సంతోషకరమని తెలిపారు. అలాగే దాతలకు వారి కుటుంబ సభ్యులకు లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో అమర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

షర్మిలపై బీజేపీ నేతలు ఆగ్రహం

విశాలాంధ్ర - చెన్నూరు : జనతా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై షర్మిల చేసిన వ్యాఖ్యల పై భారతీయ జనతా పార్టీ చెన్నూరు మండలం ఉపాధ్యక్షులు గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రధాని మీద షర్మిల చేసిన వ్యాఖ్యలను పద్ధతి కాదు అంటూ ఆయన మండిపడ్డారు. మీ యొక్క స్వార్థ రాజకీయాల కోసం మీరు ఎంత దిగజారుడు రాజకీ యాలు చేస్తున్నారో అర్థమవుతుంది. రాహుల్ గాంధీ ఇతర దేశాల కు వెళ్లిన మన దేశంపై విషం చిమ్ముతున్నాడు. రాహుల్ గాంధీ కుటుంబం మరియు అందరూ దేశద్రోహులు. దేశాన్ని అధ్వాన్నమైన స్థితిలో ఉంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది మీరు ఇంకా నీతి వాక్యాలు వల్లిస్తున్నావు. నరేంద్ర మోడీ గారి గురించి ప్రజలందరికీ తెలుసు, వారు ప్రపంచ దేశాల్లో భారత్ ని ముందు దశలో ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని, తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ముకుంద స్వామి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షు లు వెంకటసుబ్బయ్య, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: చెరువును కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఎగువ గొట్టివీడు గ్రామం మావిళ్ళపల్లె వద్ద ఆక్రమణకు గురైన సర్వే నంబర్ 252 లో గల నాన్ చెరువును ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు నాలుగు ఎకరాల చెరువు కబ్జాకు గురైందన్నారు. దీనివల్ల చుట్టుప్రక్కల ఉన్న మారుమూల గ్రామాల్లో ఉన్న మూగ జీవివాలకు మేత, పసువులకు తాగడానికి నీల్లు కూడా లేకుండా చేసి చెరువును పూడ్చి చదును చేశారన్నారు.తక్షణమే కబ్జా దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం. ఎల్)లిబరేషన్ నాయకులు. రమణ, రఘునాథ్,స్థానిక ప్రజలు పి.పెద్దినాయుడు,పి. చిన్నప్ప నాయుడు, తదితర్లు పాల్గొన్నారు.

మహిషాసురమర్దిని అలంకారంలో ఇరుగులమ్మ

విశాలాంధ్ర-గాలివీడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం పూజారి వాండ్లపల్లె ఇరుగులమ్మ తల్లి మహిషాసురమర్దని అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈసందర్భంగా వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ మాట్లాడుతూ మహిషాసురుడిని సంహరించిన దుర్గాదేవి మహిషాసురమర్దని రూపం ఎంతో శక్తిమంతమైనదన్నారు.సకల దేవతల శక్తులను సింహ వాహనిగా ఈ దేవి ధరిస్తుందని,ఈ మహోగ్ర రూపంలో తల్లి భక్తులకు అనేక ఆయుధాలతో,దివ్యతేజస్సుతో దర్శన మిస్తుం దన్నారు. ఈ రూపం భక్తుల మధ్య భయాన్ని తొలగించి విజయాన్ని ప్రసాదిస్తుందని భక్తుల ప్రఘాడ విశ్వాసం అన్నారు. మహిషాసుర సంహారం జరిగిన రోజును మహర్నవమిగా జరుపు కుంటూ చేసిన చండీ సప్తశతీ హోమం వల్ల భక్తులకు శత్రుభయం ఉండదని,అన్నింటా విజయం కలుగుతుందన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చండీ హోమం లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆ వాసవి మాత ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, మండల మాజీ కన్వీనర్ సిద్ద వరం గోపిరెడ్డి, గడికోట వెంకట సుబ్బారెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, గీతాల నర సింహారెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, నడివీధి సుధాకర్, అరిగె హరిబాబు, సునీల్ రెడ్డి, ఆనాల మధు యాద వ్, ఉప సర్పంచ్ ఇబ్బు, ముమ్మడిశెట్టి సుధాకర్, మోషే, మైనారిటీ నాయకులు షేక్, షబ్బీర్, పసతల గంగ య్య,పెసుబాల నాగ సుబ్బయ్య, కాకిచంద్ర, విజేయు డు, స్వామియేలు మల్లె, ఎముక దుర్గయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

ఇంఛార్జి రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆటల పోటీలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలుగు దేశంపార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలంలోని మంగం పేట యూత్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 5వ వాలీబాల్ టోర్నమెంట్ ను ఇంఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబిం చారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడ ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం లబిస్తుంద న్నారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం సంతో షమని మంగంపేట యూత్ స్పోర్ట్స్ అసోసియేషన్ ను అబినందించారు.ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి 26 జట్లు పోటీలో పాల్గొన్నాయి.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయు లు ముక్కా విశాల్ రెడ్డి,సాయి వికాస్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,కల్లా చలపతి, గునిపాటి చెన్న రాయుడు, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేందర్ రెడ్డి, క్రీడాకారులు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వానికి, ప్రజల కు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే రాజంపేట ప్రెస్ క్లబ్ ధ్యేయమని గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, అధ్యక్షుడు బచ్చోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు స్వీట్ బాక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందన్నారు. అందులో భాగంగానే విజయదశమి సందర్భంగా కమిటీ సభ్యులకు కూడా స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విజయదశమి పండుగ పాత్రికేయుల జీవితాలలో కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ఓబులేసు, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శులు కళ్యాణ్, రాయల్, మంద్ల శ్రీహరి, దుర్గయ్య, వెంకటసుబ్బయ్య, నరసింహ, నాగేంద్రప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

..వినిపించేనా..!

(మొదటి పేజీ తరువాయి) కాని, ఇప్పటికే మంజూరైన రూ 351కోట్లు ఖర్చు చేసి 21.80 కిలోమీటర్లు పూర్తి చేసిన ప్రాజెక్టును వద్దని లేఖా వ్రాయడం చారిత్రిక తప్పిదం అయింది. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే చెల్లించి రైల్వే శాఖ పనులు పునః ప్రారంభించేటట్లు కూటమి ప్రభుత్వంలో చర్యలు తీసుకుని పెండ్లిమర్రి నుంచి, రాయచోటి వరకు మూడవ దశలో మదనపల్లె నుండి కోలార్ వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలువిజ్ఞప్తి చేస్తున్నారు.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి నూతనం గా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ పూర్తి నిర్మాణం చేయకపోవడం వలన దుమ్ము ధూళి ఎక్కువ అవుతుందని అదేవిధం గా మధ్యాహ్న సమయంలో నీడ లేక ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నా రన్నారు. చక్రాయపేట వేముల, వీరపునాయునిపల్లె మండలాలకు కేంద్రంగా వేంపల్లి ఆర్టీసీ బస్టాండు నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

పెత్తందారుల వ్యవస్థ పోవాలి

(మొదటి పేజీ తరువాయి) పోరాటం చేసి వారికి ఉండేందుకు కలుస్తాలలో గుడిసెలు నిర్మాణం చేస్తే వాటిని తొలగించి వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భూ పోరాటం చేస్తే వారిపై కేసులు పెడుతున్నారని, పార్టీలకు జై కొట్టి 10000 ఎకరాలను ఆక్రమణ చేసిన వారిని వదిలిపెడుతున్నారని పేదవాడికి ఉండేందుకు గుడిసె వేసుకుంటే తప్పేమిటి అని ఆయన ప్రశ్నించారు. బ్రహ్మంగారిమఠం బద్వేల్ మైదుకూరు ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలు భూ ఆక్రమాలు జరుగుతున్నాయని వాటి నరకట్టే విధంగా భారత్ కమ్యూనిస్టు పార్టీగా ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిస్తున్నామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతం నుండి ప్రతి నిరుపేద కుటుంబానికి ఒకటిన్నర ఎకరా చొప్పున సాగుభూమి ఇచ్చారని వారి భూములు ఎక్కడ ఉన్నాయో వారికే తెలియదని డి ఫారం పాస్ బుక్ ఇచ్చారు గాని సబ్ డివిజన్ మాత్రం కాలేదని అధికారులు రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు తప్ప పేద ప్రజల పక్షాన నిలబడి నాయకులు అధికారులు లేరన్నారు. అదేవిధంగా బ్రహ్మసాగర్ రిజర్వాయర్ అయకట్టు క్రింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని బ్రహ్మ సాగర్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు అందించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గలు సభ్యులు, వీర శేఖర్, శివరాం, కేసీ బాదుల్లా, ప్రజా నాట్యమండలి, సీనియర్ నాయకులు రమణ, బద్వేల్ ఏరియా కార్యదర్శి, బాల ఓబయ్య, మైదుకూరు రైతు సంఘం నాయకులు, భాస్కర్ షావలి, బి మఠం సిపిఐ మండల కార్యదర్శులు హృదయనాద్, నారాయణ, పెద్దలపల్లె ప్రభాకర్ లక్ష్మీనారాయణ , లక్కినేని, ప్రభాకర్, మహేష్,వివిధ ప్రాంతాల నుండి సిపిఐ కార్యకర్తలు నాయకులు ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా, ఐసీఐసీఐ బ్యాంకు వారిచే శ్రీ బాల పోగు మహేంద్రనాథ్ గారికి జారీచేయబడిన ఐడి కార్డు.2425170, కడప లో పోగొట్టుకోవడం జరిగింది. పైన తెలిపిన ఐడి కార్డు ఎవరికైనా దొరికిన/ లభించిన, క్రింద తెలిపిన చిరునామాకు పంపవలసిందిగా ప్రార్థన. మేనేజర్, డెబిట్ మానేజ్మెంట్ సర్వీసెస్ గ్రూప్, ఐసీఐసీఐ బ్యాంకు లిమి టెడ్, 4 వ ఫ్లోర్, మురళి చాంబర్స్, ఎం.జి.రోడ్, విజయవాడ 520010. మరియు, ఐసీఐసీఐ కష్టమర్లు దరికి తెలియజేయనది ఏమనగా ఐడి కార్డు నెం.2425170 కలిగిన అనధికార వ్యక్తికి ఎటువంటి చెల్లింపులు చెయ్యవద్దని మనవి. మరియు యావన్మంది గమనించవలసింది మన ఏమనగా ఐడి కార్డు నెం.2425170 కలిగిన అనధికార వ్యక్తికి చెల్లింపులు చేసిన లేక ఆర్థిక లావాదేవీలు జరిపిన యెడల ఐసీఐసీఐ బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు.

తేదీ: 10-10-2024

స్థలం: కడప, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

Sd/- For ICICI Bank Limited

శ్రీ వైభవంగా చండీ హోమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో దేవి శరవణ రాత్రుల ఉత్సవాల్లో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని అమ్మవారి శాల ప్రెసిడెంట్ బన్నూరు కృష్ణమూర్తి యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి పూజలు నిర్వహించారు, అమ్మవారి శాలలో వేద పండితుల తో చండి హెూమంలో,ఉభయ దాతలైన బన్నూరు కృష్ణమూర్తి ధర్మపత్ని పద్మావతమ్మ యాదాళ్ల వెంకటసుబ్బయ్య ధర్మపత్ని కళ్యాణి పబ్బతి నాగేశ్వరరావు ధర్మపత్ని ఉమామహేశ్వరి సుంకు నాగేశ్వరరావు ధర్మపత్ని స్వర్ణలత అయ్యప్ప సురేష్ బాబు ధర్మపత్ని సౌమ్య దీప్తి ,పబ్బతి రామచంద్రయ్య ధర్మపత్ని లక్ష్మీదేవి,సుంకు శేఖర్ బాబు ధర్మపత్ని లక్ష్మీదేవి, ముచ్చర్ల శేషయ్య,ధర్మపత్ని వీరభద్రమ్మ, నిర్వహించారు.రాత్రికి అమ్మవారికి సుహాసిని పూజ కన్య పూజ నిర్వహిస్తామని ,కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన ,సుంకు సురేష్ బాబు,దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, మాకం సుధాకర్ దుగ్గిశెట్టి గురయ్య,ఆలంపల్లి సాయి, పత్తి సురేష్, యాదాళ్ల సురేంద్ర, గంగిశెట్టి సతీష్,ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు పోటాపోటీ దరఖాస్తులు

16 షాపులకు 389 మంది దరఖాస్తులు: ఎక్సైజ్ సీఐ వెల్లడి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల సెక్టారు పరిధిలో మద్యం షాపులకు పోటాపోటీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ విశ్వనాథరెడ్డిలు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలో పులివెందుల 7, వేంపల్లి 5, లింగాల 2, వేముల , చక్రాయపేట మండలాలకు ఒక్కొక్కటి చొప్పున 2 మొత్తం మొత్తం 16 మద్యం షాపులకు 389 దరఖాస్తులు వచ్చా య న్నారు. వీటిలో పులివెందులకు 151, వేంపల్లి 131, వేముల 19, లింగాల 31, చక్రాయపేట 27 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈ నెల 16వ తేదీన కడప జెడ్పీ కార్యాలయంలో లక్కీడీప్ ద్వారా డ్రా తీస్తామన్నారు. లక్కిడిప్‌లో షాపులను దక్కించుకున్న షాపులను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.

ఘనంగా సూర్యనందన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో ఘనంగా సూర్యనందన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. శుక్రవారం స్థానిక శ్రీచైతన్య పాఠశాల సమీపంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మనవడనైనా సూర్య నందన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. కట్ చేసిన కేక్ ను ప్రాంతంలోని పిల్లలకు, టిడిపి కార్యకర్తలు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమల రెడ్డి, అతికారి రమణ, సుదర్శన్, ఇమ్రాన్, బాల వెంకటరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

సీపీఐలో పలు కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ అల్పెరగని పోరాటం గా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రజల పక్షాన నిలబడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నేలటూరు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు పెద్దలపల్లె ప్రభాకర్, లక్ష్మీనారాయణ రవి జానయ్య సత్యం ఓబులపతి విజయ్ చంద్ర రాజు మల్లేష్ కళ్యాణ్ బాల ఓబయ ఓబులేష్ జయ వర్ధన్ హర్షవర్ధన్ శేఖర్, సూరి మరో కొంతమంది సిపిఐ పార్టీలో జిల్లా కార్యదర్శి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్, శివరాం కేసి బాదుల్లా బాలఓబయ్య హృదయ నాథ్ సమీక్షంలో సిపిఐ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు వ్యతిరేకంగా ఉంటూ భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీలోకి ప్రజలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రాజకీయ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీలు వైపే ప్రజలు చూస్తున్నారని పెత్తందాల పార్టీలలో పేద ప్రజలు ఉండే పరిస్థితి లేదని కమ్యూనిస్టు పార్టీల వైపే పేద ప్రజలు ఉన్నారు. అందులో భాగంగానే కమ్యూని స్టు పార్టీలోకి పలు కుటుంబాలు పార్టీలోకి వచ్చాయని గతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఈ మండలంలో బలంగా ఉండేదని బ్రహ్మ సాగర్ నిర్మాణం నుండి అనేక ఉద్యమాలు చేసి అనేక కేసులు బనాయించుకున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీని ఆనాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీలు పోరాటం చేస్తున్నాయని పార్టీ బలోపేతం చేసేందుకు ప్రజా సంఘాలు కార్యకర్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రభాకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు ప్రజల పక్షాన నిలబడడం పార్టీ సిపిఐప్రజాసేవలో నిరంతరంగా పోరాటం చేస్తూ ప్రజల పక్షాన దీటుగా నిలబడిన సిపిఐ అని అందుకే పార్టీలో చేరడం జరిగిందన్నారు. మండలంలో సిపిఐ పార్టీని ఒక బలమైన పార్టీగా తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ, పార్టీ అనుబంధ అయినా ప్రజాసంఘాల పార్టీ నాయకులు, రమణ, షావలి భాస్కర్ లక్కినేని ప్రభాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి : దుర్గామాత మహిషాసు రుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజించి పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరికి ధనం, ధ్యానం, ధైర్యం, అభయం, విజయం, ఆరోగ్యం, విద్య, సంతానం, సౌభాగ్యంతోపాటు ఆయుః రారోగ్యాలను కలుగజేయాలని అన్ని రంగాలలో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని వారు ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

కన్యకా పరమేశ్వరి అలంకారంలో వాసవి మాత



విశాలాంధ్ర -ఒంటిమిట్ట : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవ రాత్రులు భాగం గా తొమ్మిదో రోజు శుక్రవా రం వాసవి మాత వాస వి కన్యకా పరమేశ్వరి అలం కా రంలో భక్తులకు దర్శ నం ఇచ్చారు. అమ్మవారి శాల అధ్యక్షుడు సోమిశెట్టి మనో హర్ బాబు ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉదయం వాసవి హెూ మం, గణ పతి హెూ మం, నవగ్రహ హెూమం నిర్వహిం చారు. మంత్రపుష్పం నవమంగళ హారతులు ఇచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.

క్రిస్టియన్ భవన్‌కు రూ.10 కోట్లు కేటాయింపుపై హర్షం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగు టిడిపి కార్యాల యంలో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈటె స్వామి దాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిన్నటి రోజున మైనార్టీ శాఖ మంత్రి తో అధికారులతో సమావేశమై క్రైస్తవ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో క్రిస్టియన్ భవనం నిర్మాణం కొరకు రెండు ఎకరాలు కేటాయించి 16 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి భవన నిర్మాణం 90 శాతం పనులు పూర్తి చేశారు. వైకాపా ప్రభుత్వము రాగానే క్రిస్టియన్ భవనం మూత పడిపోయింది అనేకసార్లు క్రిస్టియన్ భవన్ వద్ద ధర్నాలు నిరసన చేసిన జగన్మోహన్ రెడ్డికి చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు. మిగిలిన 10 శాతం పూర్తి చేయలేదు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్న కాలంలో క్రిస్టియన్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రైస్తవ పెద్దలు క్రిస్టియన్ భవన్ గురించి గానీ క్రైస్తవ సమస్యల గురించి గానీ రాష్ట్రంలో వరద వలన చంద్రబాబు దృష్టికి తీసుకోకపోయినా క్రైస్తవుల పట్ల విశ్వాసంతో క్రిస్టియన్ భవన్ కు 10 కోట్లు కేటాయించి పనులు ప్రారంభం చేయవలసిందిగా అధికా రులకు ఆదేశించడం జరిగిం దన్నారు. క్రైస్తవు లకు పవిత్ర పుణ్యక్షేత్రము జెరూసలేం యాత్రకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.క్రైస్తవ సమాధుల కు స్థలాలు సరిపోగా క్రైస్తవులు ఇబ్బంది పడకూడదని అధికారులు పరిశీలించి త్వరగా స్థలాలను కేటాయించాలని కలెక్టర్లకు ఆదేశించా రన్నారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో క్రైస్తవ సమాజం హర్షం వ్యక్తం చేశారు. క్రైస్తవ ఓట్లతో అధికారం నీకు వచ్చిన జగన్ రెడ్డి క్రైస్తవులను సర్వనాశనం చేశాడన్నారు. పవిత్రమైన తిరుపతి లడ్డు లో జంతు అవశేషాల నుండి తీసిన నెయ్యిని వాడి హిందూ వుల మనోభావాలనుజగన్ రెడ్డి దెబ్బతీశారన్నారు. జగన్ కి క్రైస్తవుల పట్ల కానీ, హిందువుల పట్ల కానీ గౌరవం విశ్వాసం లేదన్నారు. మత సామరస్యాన్ని కాపాడడంలో విఫలుడయ్యాడన్నారు.సీఎం చంద్రబాబు క్రైస్తవుల పట్ల, గౌరవం నమ్మకం విశ్వాసం కలిగిన వ్యక్తి అని అన్నారు. క్రైస్తవ సమాజం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలుకలిగి ఉంటారని రాష్ట్ర అధ్యక్షుడు ఈటెస్వామి దాసు తెలిపారు. ఈ కార్యక్ర మం లో క్రిస్టియన్ సెల్ నాయకులు కుమార్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం లో తన తల్లి కీ.శే చంద్ర లీలమ్మ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు న్యాయవాది సుమంత్ కుమార్ తన తల్లి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మనిషి జన్మ నిచ్చిన తల్లి తండ్రుల విలువ గుర్తించాలని, ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలని, వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదని కోరారు. అన్నదాన కార్యక్రమంలో న్యాయవాదులు బాలాజీ, మస్తాన్, దినేష్‌లు పాల్గొన్నారు.

ఏడు మద్యం షాపులకు 150 దరఖాస్తులు...

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాలకు చెందిన ఏడు మద్యం దుకాణాలకు గాను 150 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ ఎస్సై అహమ్మద్ తెలిపారు. లక్కిరెడ్డిపల్లె షాప్ నెంబర్ 17 కు 24 దరఖాస్తులు, 18 షాప్ కు 27 దరఖాస్తులు, రామాపురం మండలం లోని 22 వ షాప్ కు 18 దరఖాస్తులు, 23 వ షాప్ కి 20 దరఖాస్తులు, గాలివీడు మండలంలోని 19 వ షాప్ కు 22 దరఖాస్తులు,20 వ షాప్ కి 18 దరఖాస్తులు,21 వ షాప్ కి 21 దరఖాస్తులు వచ్చినట్లు ఎస్సై తెలిపారు .ఈనెల 14న రాయచోటి లయా గార్డెన్స్ లో లక్కీ డ్రిప్ సిస్టం ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు.

.. ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి) పట్టికను తోపుడుబండికి తగిలించి నిత్యావసర వస్తువులు, కూరగాయలు తోపుడు బండిలో ఉంచి వినూత్న నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద, మధ్య తరగతి ప్రజలు రెండు పూటల తిండికి కూడ నోచుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే కాకుండా విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారన్నారు. ఆప్కాబ్ మాజీ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీనికి తోడు పన్నుల బాదుడు తప్పడం లేదన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, పోరెడ్డి నరసింహారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, శౌరీ సుభాష్ రెడ్డి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, సర్పంచ్ మోపూరి ప్రశాంతి తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఆది, భూపేష్

విశాలాంధ్ర – జమ్మలమడుగు : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి నియోజక వర్గం ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణతో ఆదిపరాశక్తి మహిషాసురిని అంతమందించింది విజయదశమి రోజునేనని అందుకే విజయ దశమి రోజున విజయానికి స్ఫూర్తిగా నవరాత్రులు అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలని, ప్రజలకు ప్రగతి ఫలాలు అందాలని వారు ఆకాంక్షించారు. జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండగను జరుపుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

మీనాక్షి దేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర- సుండుపల్లె :మండల కేంద్రమైన సుండుపల్లె లోని వైశ్యా బజారులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు అర్చనలు నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతిరోజు సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ మీనాక్షి దేవిగా పూజలు అభిషేకలు చేశారు.శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు చేసి పట్టు వస్త్రాలతో మీనాక్షి దేవి అలంకరణ చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు,అర్చనలు చేయించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దుర్గమ్మకు అభిషేకం,హోమం

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి పంచాయితీ నల్లగుట్టపల్లిలో వెలసిన దుర్గమ్మకు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామస్తులు మాలలను ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం హెూమం ఏర్పాటు చేసి గ్రామస్తులందరూ హెూమం కార్యక్ర మంలో పాల్గొన్నారు. మాలలు ధరించిన భక్తులు మాలలను తీసివేశారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉదయగిరి ఎల్లమ్మ దేవాలయంలో లక్షకుంకుమార్చన

విశాలాంధ్ర -రాజంపేట: తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజంపేట పట్టణం మన్నూరులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఉదయగిరి ఎల్లమ్మ తల్లి దేవస్థానములో శుక్రవారం జరిగిన లక్ష కుంకుమార్చన కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన మహిళా భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు కొర్రపాటి నవీన్ కుమార్ స్వామి లలితా సహస్రనామాలను లయబద్ధంగా వినిపిస్తూ ఉండగా మహిళలు భక్తి పరవశంతో అమ్మవారికి కుంకుమార్చన గావించారు. ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ లక్ష కుంకుమార్చన కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను భక్తులకు తెలియజేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎల్లమ్మ తల్లి సిద్ధిధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం బొమ్మ రామ సుబ్బమ్మ, ఎన్. శివకుమారి బృందాలచే జరిగిన లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న అందరూ భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు ఆలయ కమిటీ అధ్యక్షులు నక్కా సాయి ప్రసాద్, కార్యదర్శి పోతుల సుధాకర్, అర్చకులు కొర్రపాటి రవి మోహన్ స్వామిలు కుంకుమార్చన కార్యక్రమానికి విచ్చేసిన మహిళా భక్తులకు ఎల్లమ్మ తల్లి శేష వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, నాగా వేణుగోపాల్ రెడ్డి, వరదయ్యగారి పల్లెకు చెందిన గోశాల నిర్వాహకులు నరసారెడ్డి, భక్తవత్సల రెడ్డి, నరసింహులు, మల్లెల హైమావతి, నాగా సుభాషిణి, సురేఖ, రుక్మిణమ్మ, సదా, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ...శనివారం ఉదయం 10 గంటలకు విజయదశమి విశిష్టత పైన ధర్మాచార్యులు గంగనపల్లి వెంకట రమణచే ప్రవచనం, అనంతరం కళాకారులచే అన్నమాచార్య సంకీర్తనలు కార్యక్రమం ఉంటాయని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాలకు విరివిగా భక్తులు విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ ద్వారా..

వినికిడి పరికరాలు పంపిణి

విశాలాంధ్ర -రాజంపేట: కేంద్రం ప్రభుత్వం మినిస్ట్రీ ఫర్ సోషల్ జస్టిస్ ద్వారా వికలాంగులకు మరియు దివ్యాంగులకు దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నవి. అందులో భాగంగా చెవిటి వారికి వినికిడి పరికరాలు అలిమ్ కో సంస్థ ద్వారా మంజూరు చేయించి రాజంపేట మండలం పెద్దకారంపల్లి పంచాయతీ అరుంధతి వాడ చెందిన గంపాల సుబ్బయ్య, నాగిపోగు సుబ్బమ్మ, సుబ్బారాయుడు లకు వినికిడి పరికరాలు బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ సాయి లోకేష్ ద్వారా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క సంస్థ ద్వారా వారికి కావలసిన పరికరాలను పొంద వచ్చును. అందుకు తన వంతూ ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ అచ్చమ్మ మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ తమ గ్రామానికి హామీ ఇచ్చిన వెంటనే దేవాలయానికి మైక్ సెట్ గతంలో ఇవ్వడం కాక మరియు ఈ రోజు వినికిడి పరికరాలు పంపిణీ చేసినందుకూ కృతజ్ఞతలు తెలిపి వారి గ్రామ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య పాల్గొన్నారు.

శిల్పారామంలో దసరా సంబరాలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో దసరా సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బీజేపీ సాంస్కృతిక విభాగం కన్వీనర్ భాను ప్రకాష్‌లు జ్యోతి ప్రజ్వలన,, దుర్గామాత పూజ అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శిల్పారామం పులివెందుల ప్రాంత ప్రజలకు ఆటవిడుపు గా ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తోంది అని, శిల్పారామం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దసరా సంబరాలు మొదటి రోజు మదనపల్లికి చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ, సూర్య మాస్టర్ మరియు ఉషా జ్యోతి ఆధ్వర్యంలో జానపద మరియు శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులను అలరించింది. పాటకు తగ్గ అభినయం, హావభావా లతో ప్రేక్షకులను అలరించారు. ఏవో సుధా కర్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు. ఇదే రోజు వై.యస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో దసరా సంబరాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. దసరా సంబరాలు మొదటి రోజు స్థానిక పులివెందులకు చెందిన యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, యువకిషోర్ మాస్టర్ ఆధ్వర్యంలో కోలాటం, జానపద మరియు సినీ పాటలకు నృత్యం ప్రేక్షకులను అలరించింది. చిన్నారుల నృత్యాలు సందర్శకులను అబ్బురపరిచాయి. ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ నెల 13వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఏవో సుధాకర్ తెలిపారు.

దసరా శుభాకాంక్షలు : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : కడప విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈ దసరా పండుగ అందరికీ విజయాలు చేకూ ర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాలవారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలషించారు.

సమస్యల పరిష్కారానికి కృషి : టిడిపి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలం కెబుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అయ్యవారిపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శుక్రవారం ఉదయం అయ్యవారిపల్లి గ్రామ ప్రజలతో సమావేశం అయ్యారు.గ్రామస్తులు పలు సమస్యలు శ్మశానానికి దారి, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇంటి స్థలాలు,11 కెవి విద్యుత్ లైన్ ఇండ్లపైన లేకుండా చూడాలని తదితర సమస్యలను వికాస్ రెడ్డి దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పెండింగ్ సమస్యలపై నాన్నతో, ఎమ్మెల్యే తో అదికారులతో చర్చించి దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయ్యవారి పల్లికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.విద్యుత్ లైన్ ఇండ్లపైన లేకుండా చూడాలని ట్రాన్స్ కో రూరల్ ఎఇ యోగానంద్ ను పిలిపించి మాట్లాడారు. గ్రామస్తులు అందరూ వికాస్ రెడ్డి కి అబినందనలు తెలియజేసి సంతోషా న్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు మందా సుబ్బరాయుడు, రాజబోయిన రాజయ్య,అడివి నరసింహులు,పులి వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.



నెక్స్ట్ జెన్ ఎఫ్‌పిఓలో రైతుల సభ్యత్వం ప్రారంభం

సభ్యత్వాన్ని తీసుకుంటున్న ఎర్రగుంటపల్లి పంచాయతీ రైతు రెడ్డి శేఖర్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోధిషా వలి స్థాపించిన ఆర్ శ్యాట్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెక్స్ట్ జెన్ అనే ఎఫ్. పి. ఓ ను ప్రారంభించడం జరిగింది. పీలేరు మండలంలోని 15 పంచాయతీల్లోని రైతులను సంఘటితం చేసి వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం రైతులను శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్ని అవలంబిస్తూ వారు ఆర్థికంగా ఎదగడానికి రైతులే నలుగురికి ఉపాధి కల్పించే దిశగా ఈ ఎఫ్ బి ఓ ను అభివృద్ధి చేయాలి అనే సంకల్పంతో ఈరోజు నుండి రైతులకు ఎఫ్ పి ఓ యొక్క విధివిధానాల గురించి వివరిస్తూ సభ్యత్వాన్ని స్వీకరించడం జరుగుతుంది. కావున పీలేరు మండలంలోని 15 పంచాయతీలకు సంబంధించిన రైతులు బోధిషా వలిని సంప్రదించి ఎఫ్‌పిఓలో సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు.

వృద్ధ దంపతులకు హెల్పింగ్ మైండ్స్ సాయం

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లి పట్టణం,చుట్టుపక్కల ప్రాంతాల్లో యాచిస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధ దంపతులకు హెల్పింగ్ మైండ్స్ కార్యాలయం వద్ద బరువు చూసుకునే మిషన్ (వెయిట్ మిషన్),పాద రక్షలు,దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ వృద్ధ దంపతులకు బరువు చూసి ఎవరైనా తమ వంతు సహాయం చేయాలని,తమ వంతుగా చిరుసహాయం అందించినట్లు పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరాం,ఖాజా,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

హబీబ్‌కు మాజీ మంత్రి పెద్దిరెడ్డి భరోసా

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో నెలకొని ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు నేను ఉన్నానని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా కు మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన శుభాకాంక్షలును హబీబ్ బాషా తెలియజేశారు.పలు విషయాలను, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని ప్రతి విషయాన్నికి నేనున్నానని భరోసా కల్పించడం జరిగిందని హబీబ్ భాషా తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలసిన వారిలో వార్డు సభ్యులు అభిద్,నాగభూషన , పిక్క రమణ ,పరమేష్ తతితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేద్దాం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె : స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజా సంఘాల సమాఖ్య గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో వెలుగు ప్రత్యేక పాఠశాల నందు శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రజాసంఘాలు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొదటిగా మానవ అక్రమ రవాణాకు గురైన వారు,హత్యలకు బలైన వారి కొరకు పూలతో నివాళులర్పించి,కొవ్వొత్తులతో మౌనం పాటించారు.నేటి సమాజంలో జరుగుతున్న ఘటనలపై అందరూ అవగాహన పెంచుకోవాలని,పేదరికం నిర్మూలించాలని, జ్ఞానాన్ని పెంపొందించాలని, ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేటట్లు నడుచుకోవాలని, ప్రేమ,పెళ్లి, ఉద్యోగాలు,ఉపాధి,సినిమాల్లో అవకాశాల పేరుతో అక్రమ రవాణాను అరికట్టే దిశగా అవగాహన కల్పించా లన్నారు.మహిళలు,చిన్నారులు,బాలికలను లైంగికంగా వేధించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు.సమాజంలో హింస ప్రవృత్తిని నివారించడానికి అడహక్ కమిటీని వేయడం జరిగింది.రాబోవు రోజుల్లో ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా కమిటీ పర్యవేక్షిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించేటట్లు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి స్వచ్ఛంద సంస్థలకు అప్రిషియేషన్ సర్టిఫికేట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి స్వచ్ఛంద సంస్థలు ప్రజాసంఘాలు గ్రామ జ్యోతి సొసైటీ బి.సుభద్ర,వెలుగు ఉదయ మోహన్ రెడ్డి భాగ్యలక్ష్మి,వైయస్ మునిరత్నం,సామాజిక కార్యకర్త డాక్టర్ యమలా సుదర్శనం మాల మహానాడు అధ్యక్షులు,ముని గోపాలకృష్ణ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు,శ్రీనివాసులు సిపిఎం,ఈశ్వరయ్య రీడో సంస్థ,పసల పియర్స్ సంస్థ,వేమ నారాయణ పవిత్ర సేవా సంస్థ,బొజ్జప్ప ప్రెస్ సంస్థ,లలితమ్మ ఫోర్డ్ సంస్థ,కవిత రాణి,కృష్ణ చరణ్ చైతన్య సర్వీస్ సొసైటీ,కలిచెట్ల రెడ్డి గణేష్ యువశక్తి ఫౌండేషన్, అబూబకర్ హెల్పింగ్ మైండ్స్ సొసైటీ,జీవిఎస్ బాబు గ్రేట్ విజన్ సంస్థ,ఏఆర్ సురేష్ కరాటి మాస్టర్,మోహన డిలీట్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సంస్థ,కరుణ సమాజ సేవకులు,శివ,రెడ్డి శేఖర్,శశి,స్వీటీ,వరలక్ష్మి,గ్రామ జ్యోతి,సొసైటీ సిబ్బంది,శివశక్తి ఫౌండేషన్ టీం వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. సహాయ,సహకారాలు అందించిన వెలుగు ఉదయ మోహన్ రెడ్డికి గ్రామ జ్యోతి సొసైటీ తరఫున స్వచ్ఛంద సంస్థల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి సుభద్ర కృతజ్ఞతలు తెలిపారు.

క్షేమంగా గమ్యం చేరాలంటే హెల్మెట్ ధరించండి: సీఐ

విశాలాంధ్ర-మదనపల్లె : క్షేమంగా గమ్యం చేరాలంటే బైకులు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని వన్ టౌన్ సీఐ చాంద్ భాషా తెలిపారు. శుక్రవారం సాయంత్రం మదనపల్లె- బెంగళూరు రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా బైకులు నడుపుతున్న వారిని గుర్తించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రాణం యొక్క విలువను వివరించారు. కుటుంబ సభ్యులు రక్త సంబంధీకులు, ఆత్మీయులను కోల్పోతే ఆ కుటుంబం ఎలాంటి కష్టాల్లో కూరుకుపోతారో తెలిపారు. ఒక్కసారి మానసిక ధైర్యాన్ని కోల్పోతే ఆ కుటుంబం బయటపడటం కష్టం అన్నారు. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అన్సర్ భాష, సిబ్బంది సయ్యద్ బాషా, తేజ సింహ, జమీల్, లత తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలిక దినోత్సవం సంబరాలు

విశాలాంధ్ర- పీలేరు : బాలికపై వివక్ష కుటుంబ అభివృద్ధికి బారి అవరోధమని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు.శుక్రవారం తలుపుల గ్రామంలో పి.హెచ్.సి ప్రధాన వైద్యాధికారి డా:రమేష్ రెడ్డి ఆదేశాల మేరకుఅంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు.బాలికల హక్కుల్లో భాగంగా విద్య,పోషణ,ఆరోగ్యం పట్ల. లింగ వివక్షత లేని శ్రద్ధ కుటుంభంలోని తల్లిదండ్రుల నుంచే మొదలైతే,ఆడబిడ్డ అన్నిరంగాల్లో అభివృద్ధికి కారణమవుతుందని,లేనిచో ఆడబిడ్డ మనుగడ అన్ని రంగాల్లో హానికర ప్రభావం చూపుతుందని,బాలిక అక్షరం ఆసరా చేసుకుని, హక్కుల సద్వినియోగం కోసం, మరియు వివక్షతను రూపుమాపే దిశగా అవగాహన అవసరమని ,కొండయ్య బాలికలకు వివరించారు.తర్వాత ఆడబిడ్డ రక్షణ - అందరిబాద్యత,సృష్టికి మూలం ఆడబిడ్డ,ప్రగతికి చిహ్నం ఆడబిడ్డ, మొదలగు నినాదాలు చేస్తూ.. పురవీధుల్లో బాలికల సహకారంతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఏయన్ యం నాగవేణి,ఆశా కార్యకర్తలు,బాలికలు పాల్గొన్నారు.

పాత కక్షలతో మహిళపై కత్తితో దాడి

విశాలాంధ్ర-మదనపల్లె : పాత కక్షలతో మహిళపై కత్తితో దాడి జరిగిన సంఘటన శుక్రవారం బి.కొత్తకోట మండలంలో వెలుగు చూసింది. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రాజారెడ్డి తెలిపిన వివరాలు.. బి.కొత్తకోట మండలం, గోళ్లపల్లె పంచాయతీ, రఘునాథ పురానికి చెందిన ఎ.రావణమ్మ(48)కి అదే ఊరికి చెందిన గణేశ్ కు ఆవుల గొడవ విషయమై పాతకక్షలు ఉన్నాయి. గురువారం అర్ధ రాత్రి గ్రామంలో జరుగుతున్న గొడవ వద్ద నిలబడి ఉన్న రవణమ్మను గమనించిన గణేశ్ చాటుగా వెళ్లి కత్తితో దాడి చేశాడు. ఆమె కేకలు వేయడంతో పరారయ్యాడు. బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించడంతో ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పి కోలు కుంటూ ఉంది. బాధితురాలు దాడి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

ప్రజల శ్రేయస్సుకు పనిచేసే నాయకుడు పెద్దిరెడ్డి

మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా కితాబు

విశాలాంధ్ర-మదనపల్లె : నిరంతరం ప్రజల శ్రేయస్సుకై పరితపించే నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి అని మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు.స్థానిక 14వ వార్డులోని వైకాపా కార్యాలయం నందు మాజీ మంత్రి మరియు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీముల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 14 వార్డు కౌన్సిలర్ షేక్ షబానా,మాజీ కౌన్సిలర్ హస్మత్ జాన్, రమాదేవి, షంతాజ్, సుమియ, మీనా, గీత, రజియా, కావ్య,యర్రం రెడ్డి, ఆటో యూనియన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే స్థానిక ప్రజలకు కేక్,స్వీట్స్ పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు.ప్రజలకు మంచి చేయడంలో పెద్దిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడు ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.భవిష్యత్తు రాజకీయాల్లో ఆయన మరిన్ని అత్యున్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.పెద్దిరెడ్డికి కలియుగ ఆరాధ్య దైవం శ్రీనివాసుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండడంతోపాటు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో అంజద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైసిపి యువనాయకులు అహ్మద్ భాష జన్మదినాన్ని పురస్కరించుకొని, కడప నగరంలోని రామాంజనేయ పురం ఖుభ మస్జిద్- మదరసాలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అహ్మద్ భాషా జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభపరిణామం ఉన్నారు. ఎంతోమంది పేదలు అన్నం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఎంతోమంది పుట్టినరోజు జరుపుకుంటున్న వారు ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, నాయకులు జయ చంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, దాసరి శివ, తోటా కృష్ణ, వెంకటేష్, బన్నీ రెడ్డి, మస్తాన్,సలీం సాహెబ్, మన్సూర్ , మౌలా, గోపి, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిద్దె పైనుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె : మిద్ది పైనుంచి పడి మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం బి కొత్తకోట మండలంలో జరిగింది. ప్రమా దానికి సంబంధించి బాధితురాలి కుటుంబ సభ్యులు, మదనపల్లె జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీ కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీ, గుడిపల్లెకు చెందిన కే. వెంకటరమణమ్మ(63) శుక్రవారం వర్షం వస్తోందని మిద్ది పైన ఆరవేసిన బట్టలు తీసుకు రావడానికి పైకి వెళ్ళింది. బట్టలు తీసుకుని మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి తీవ్రంగా గాయపడింది. కుటుంబీకులు గమనించి వెంటనే బాధితురాలిని స్థానిక బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి 108లో మదనపల్లె జిల్లా ఆసు పత్రికి తరలించారు.

వాల్మీకులను నట్టేట ముంచితే సహించేది లేదు

వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె:వాల్మీకులకు అనాదికాలంగా అన్యాయం జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని, ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలు రోడ్డుమీదికి వచ్చి ఉద్యమాలు చేస్తామని వాల్మీకి మహాసేన నాయకులు ముత్తరాశి హరికృష్ణ అన్నారు. మదనపల్లె ప్రెస్ క్లబ్ లో ఈ మేరకు వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న వాల్మీకులు కొన్ని చోట్ల ఎస్టీలుగానూ మరికొన్ని చోట్ల బీసీలుగానూ గుర్తించబడుతూ ఉన్నారు అన్నారు. బీసీలుగా గుర్తించబడుతున్న తాము రిజర్వేషన్ ఫలాలకు దూరంగా ఉండి ఉద్యోగాలు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 17న వాల్మీకి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా జరపాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల తాము సంతోషంగా ఉన్నామని అయితే అంతలోపల వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. వాల్మీకుల పట్ల గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి తప్ప ఎవరూ ఆలోచించలేదని గుర్తు చేశారు. తామంతా చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుంటాడని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహాసేన రాష్ట్ర నాయకుడు విజయ్ కుమార్, జిల్లా నాయకుడు ముత్తరాశి రవి, నియోజకవర్గ నాయకులు శ్రీన, చౌడేపల్లి నాయకులు మునుస్వామి, బంగారు శంకర, బొగ్గిటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్..పరేషాన్..!

వ్యాధుల కాలం జర భద్రం-ముందస్తు జాగ్రత్తలు ఎంతో అవసరం

నీరు నిల్వ ఉండకుండా చూడాలంటున్న వైద్యులు



విశాలాంధ్ర -రాజంపేట: జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఎక్కడికక్కడ వర్షం నీరు నిల్వ ఉండి.. పారిశుద్ధ్య క్షీణిస్తోంది. దీంతో సీజన్ వ్యాధుల భయం ప్రజలను వెంటాడుతోంది. మలేరియా, డెంగ్యూ లతో పాటు రకరకాల ఫంగల్ ఇన్ఫెక్షన్లు వంటివి ప్రజలను భయపెడుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో.. డ్రైనేజీ, మురికి కాలవల్లో నీరు నిల్వచేరి ఉండడంతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. అయితే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంలో వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సారించిన దాఖలాలు లేవని ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదముంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీరు నిల్వ ఉంటే దోమలకు ఆవాసాలుగా మారుతాయి. మరోపక్క వ్యర్థ నీటితో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదముంది. ఈ క్రమంలో ప్రజలకు అతిసార, దోమలతో వచ్చే మలేరియా, డెంగ్యూ, మెదడువాపుతో పాటు ఇతర విష జ్వరాలు వ్యాపించే అవకాశముందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.మలేరియా వచ్చిన వారికి రెండు రోజులకొకసారి చలిజ్వరం వస్తుంది. తలనొప్పి, వాంతులతో కూడిన జ్వరం రావడం, జ్వరం తీవ్రత తగ్గకపోవడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇలా అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. దీని నివారణ కోసం ఇంటి ఆవరణలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ప్రజలు ఇళ్లల్లో దోమతెరలు వాడాలి. గృహాల్లోని కూలర్లు కుండీల్లోని టిని ఖాళీ చేసి, వారానికో సారి వాటిని ఎండబెడుతూ శుభ్రం చేసుకోవాలి.వానాకాలంలో చెత్త, బురద, వరదనీరు, కొన్ని రసాయనాలు కలిసి నీటిని కలుషితం చేస్తాం. నీటి కాలుష్యంతో విరేచనాలు, పచ్చకామెర్లు, చీము రక్తవిరేచనాలు, టైఫాయిడ్, నులిపురుగుల వ్యాధులు రావచ్చు. నీళ్ల విరేచనాలు ప్రాణాలు తీసే రోగాలు, పచ్చకామెర్లు దీర్ఘకాలిక బాధిస్తుంది. ముదిరితే ప్రాణాలు తీయవచ్చు. జీవితాంతం అంగవైకల్యం కలిగిస్తుంది. నులి పురుగులు దీర్ఘకాలం మనిషిని బాధపెడతాయి.వర్షాకాలంలో గ్రామాలు, పట్టణాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మల విసర్జన చేయడంతో పరిసరాలు అపరిశుభ్రమవుతాయి. ఐదేళ్ల లోపు పిల్లలకు అంటువ్యాధులు సోకి అధిక మరణాలు జరగడానికి మలవిసర్జన కారణమవుతోంది. శాస్త్రీయ మరుగుదొడ్లను వాడితే మలం ద్వారా వచ్చే వ్యాధులను అతి సులభంగా నివారించవచ్చు.పందులు, దోమలతో మెదడువాపు సోకుతుంది. ఈ వైరస్ సోకితే, జ్వరంతో కళ్లు తిరగడం, విపరీతమైన తలనొప్పి, నీరసంగా ఉండటం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. దీని నివారణ కోసం జననివాస ప్రాంతాలకు దూరంగా పందులు ఉండేలా గ్రామా పంచాయతీ సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకోవాలి. గృహాల మధ్య నీరు నిల్వ ఉన్న చోటు ఆయిల్ బాటిల్స్ వేయాలి. దీంతో చాలా వరకు దోమలను నివారించవచ్చు.ప్రజలు ప్రధానంగా దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలి. ఇళ్లల్లో దోమతెరలు, కిటికీలకు తీగ మెస్ లు అమర్చుకోవాలి. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. పైన తెలిపిన లక్షణాలను బట్టి జబ్బులను గుర్తించవచ్చు. ఆయా వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు నిర్లక్షం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

పీలేరు డివిజన్ మద్యం షాపులకు పెరిగిన దరఖాస్తులు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు డివిజన్ మద్యం షాపులకు పెరిగిన దరఖాస్తులు పెరిగాయని పీలేరు ఎక్సైజ్ సీఐ. వి. సుబ్బారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాటలాడుతు పీలేరు103 షాపుకు 7,104 షాపు కు 8,105 షాపుకు 8,106 షాపుకు 5,107 షాపుకు 9,108 షాపుకు 6,కలకడ109 షాపుకు 22,110 షాపుకు 22, పల్లి111 షాపుకు 20 గా దరఖాస్తులు నమోదు అయినట్లు పీలేరు డివిజన్ ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.

ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు

పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయ దశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని, అన్నమయ్య జిల్లా రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శుక్రవారం ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయ దశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు. అమ్మలు గన్న అమ్మ, ఆ పెద్దమ్మ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

సర్పంచ్ కృషితో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-రాయచోటి : వీరబల్లి మండలం మట్లీ పంచాయతీ గంగాపురంలో సర్పంచ్ సోమరపు నాగార్జున ఆచారి కృషితో చెడిపోయిన స్కీమ్ బోర్ మరమ్మతు చేయించి ప్రజలకు తాగునీటి సమస్యను సత్వరం పరిష్కరించారు. గ్రామ ప్రజల తాగునీటి సమస్య జటిలంగా ఉండడంతో నాగార్జున ఆచారి శుక్రవారం స్కీం బోరు మోటరు స్టార్ట్ మరమ్మతు చేయించి బిగించడంతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. ప్రజల సమస్యలను రాజకీయాలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ పని చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పట్టణంలోని ఏబీఎం స్కూల్ ఆవరణంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సంధర్భంగా బాలికలను సమాజంలో ఉన్నతమైన స్ధానం ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని వైద్యాధికారి డాక్టర్ బద్వేలి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పీసీ పీఎన్‌డీటీ యాక్ట్ 1994పై అవగాహణ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూతురంటే కాదు భారం కుటుంబానికి దేవుడు ఇచ్చిన వరం అన్నారు. ఆడ అయిన మగ అయిన పిల్లలు ఇద్దరు ఒక్కటే అని, గర్భస్రావం తల్లి ప్రాణానికి హానికరం అన్నారు. లింగవివక్షతో గర్భస్రవానికి పాల్పడకంటి, పీఎన్‌డీటీ 1994చట్టానికి గురికాకండి, చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిని, చేయించిన వారికి అందుకు సహకరించిన వారికి 3 నుండి 5సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌డీ సొసైటీ ప్రెసిడెంట్ ఎం.వి సుబ్బారెడ్డి, కార్యదర్శి చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగాభవాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, స్ధానికులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి మహోత్సవాల్లో ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలో ఉన్న పలుగురోళ్లపల్లె పంచాయతీ పరిధిలో కొత్తపల్లి సమీపంలో కోడూరు దుర్గాంభా దేవి శరన్నవ రాత్రి మహెూత్సవాలు హాజరైన మైదుకూరు శాసన సభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొంటున్నారు. ఆయనకు ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఆహ్వానం పలికి కోడూరు దుర్గాంభా దేవి ప్రత్యేక పూజలు అభిషేకాలు పాల్గొన్నారు. ఆయనకు తీర్థప్రసాదాలు అందించారు. ఈనెల మూడో తేదీ నుండి 13 వరకు జరగబోయే దుర్గంబా దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ప్రతిరోజు సుప్రభాత సేవలో అభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు వివిధ రకాల అలంకరణలు చేపట్టి అందులో భాగంగానే శుక్రవారం ప్రత్యేక పూజలు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు ఆయనకు ప్రత్యేకంగా అమ్మవారి పూజలు పాల్గొన్నారు. అనంతరం పుష్పభరాజ ఎద్దుల పోటీలను ప్రారంభించారు మొదటి బహుమతి, పుట్టా సుధాకర్ యాదవ్ లక్ష రూపాయలు, రెండో బహుమతి 80, 000 రూపాయలు డొల్లు చెన్నకిట్టయ్య, మూడో బహుమతి 60 వేల రూపాయలు గోనె, రామ గురివిరెడ్డి కాంట్రాక్టర్ కొత్తపల్లి ఐదో బహుమతి, 40 వేల రూపాయలు డోలుచెన్నయ్య ఆరో బహుమతి పుట్ట ప్రభాకర్ 20,000 రూపాయలు, ఏడవ బహుమతి పుట్ట రమణయ్య, పదివేల రూపాయలు ఎనిమిదో బహుమతి, ఎస్ కృష్ణారెడ్డి 5,000 రూపాయలు బహుమతులను వారి చేతుల మీదుగా అందిస్తారు. యువకులకు బండలాగుడు పోటీలలో బహుమతులను అందిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు ప్రత్యేక చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మిల్లు శ్రీనివాసులు ఎల్లటూరు సాంబశివరెడ్డి పూజ శివ యాదవ్ లగసాని వీరయ్య నాగసానిగంగరాజు, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, వీరయ్య, చిలమల నారాయణ యాదవ్, సుబ్బారావు దాసు బుజ్జి , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9 వరోజు శుక్రవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ శర్మ ఆధ్వ ర్యంలో పంచామృతాభిషేకం, సప్తశతి పారాయణం, చండీ హెూమం నిర్వహించారు. అనంతరం మహిళా మండలి అధ్యక్షురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో కన్నెకల పూజ నిర్వహించారు.

ఘనంగా మహార్నవమి గుండ ప్రవేశం: దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి శాల ఎదుట మహార్నవమి గుండ ప్రవేశ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి యువతి యువకులు మధ్య వయస్కుల వారు హాజరైపుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి తడి బట్టలతో అగ్నిగుండం లో నడిచి వెళ్లి వారి వారి మొక్కలను తీర్చుకున్నారు. ముఖ్యంగా యువతీ యువకులు పోటాపోటీగా భక్తిశ్రద్ధలతో అగ్ని గుండంలో నడిచి వెళ్లారు. ఈ కార్యక్రమంలో శెట్టి ఉమ్మడి శెట్టి యంబలూరు నరసింహారావు, అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచికంటి నారాయణ, ఆలయ మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గెలివి మల్లికార్జున శెట్టి, మేడ వెంకట కుమార్, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పవాళ్లను అదిగమిస్తేనే పత్తి రైతుకు లాభదాయకం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రపంచ వ్యాప్తంగా సుమారు 75కు పైగా దేశాలల్లో పత్తి సాగుచేస్తున్నారు. దస్తులు, ఆహారం రెండింటినీ అందించే ఏకైక పంట ఇది. పత్తిగింజల నుంచి వంట నూనె, పశువుల దాణా ఉత్పత్తి చేస్తారు. కాండం ఆకులను ఇంధనంగా వాడుకోవచ్చు, 27శాతం విస్తీర్ణంలో వస్త్ర అవసరాలను ఇదే తీరుస్తోంది. పది కోట్లకు పైగా కుటుంబాల పత్తి సాగులో నిమగ్న మయ్యారు. లక్షలాది మంది పేద గ్రామీణ మహిళలతో పాటు చిన్న కమతాలు కలిగిన రైతులు, కూలీలకు పత్తి రంగమే ప్రధాన జీవనోపాది, దేశంలో మొట్టమొదటి పత్తి మిల్లు కోల్‌కతా సమీపంలోని పోర్డ్‌గోస్టర్‌లో 1818లో ఏర్పాటైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు పత్తి ప్రధాన వాణిజ్య పంట. నూనె గింజలు, చిరుధాన్యాలకు ప్రత్యామ్నాయంగా పత్తిని ఎంచుకోవడంతో తెలుగు రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం 70లక్షల ఎకరాల రికార్డు స్థాయికి ఎదిగింది. 1980వ దశకంలో తెల్లదోమ ఉదృతితో సాగు సందిగ్దంలో పడింది. అయితే 2000 నుంచి బిటి పత్తి విత్తనాల రాకతో సాగు విస్తీర్ణం అనూహ్యంగా పుంజుకుంది. 2016 వరరకు సాగు ఆశాజనకంగా ఉన్న పరిస్థిఉల్లో గులాబీరంగు పురుగు దాడి మొదలై సాగుదారులు సంకట స్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పురుగు బెడద అంతకంతకు పెరుగుతుండటంతో రైతులు సాగును పరిమితం చేసుకుంటూ వస్తున్నారు. కాలానుగుణంగా ఎదువుతున్న సమస్యలు ప్రతికూలతలతో ఇటీవల పత్తి సేద్యం తెల్లబోయింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 5లక్షల ఎకరాల మేర సాగు విస్తీర్ణం తగ్గిపోవడం గమనార్హం. రెండేళ్లుగా పత్తి సాగుదారులతో పాటు అనుబంధ పరిశ్రమలు, వ్యాపారులు సైతం ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కోవిడ్ కారణంతో పాటు పలు దేశాలల్లో ఆర్థిక మాంద్యం వంటి పరిస్థితులు నెలకొనడంతో వస్త్రాలకు అంతర్జాతీయంగా గిరాకీ క్షీణించింది. కొన్ని రాష్ట్రాలల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న విధాన నిర్ణయాలు నూలు మిల్లులకు ప్రతిబంధకంగా మారుతున్నాయి. మనదేశంలో ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులు, ప్రతికూల పరిస్థితులు పత్తిరైతులను దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు పత్తి రైతును ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా దీర్ఘకాలిక రుణాలు లేదా వడ్డీలేని రుణాలు, ఉచితంగా ఎరువులు వంటి వెసులుబాటు కల్పిస్తే రైతుకు పత్తిపంట లాభసాటిగా ఉంటుంది. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఆశిద్దాం.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే.. విజయదశమి అని.. ఈ పండుగ జిల్లా ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షిస్తూ.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసి అదితి సింగ్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నగర మేయర్.. లు శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుష్ట శక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ విజయదశమి పండుగ.. అందరికీ మంచి చేకూర్చాలని.. సకాలంలో మంచి వర్షాలు కురిసి.. జిల్లాలో పంటలు సమృద్ధిగా పండాలని, అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై ప్రొద్దుటూరు అటవీ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఫారెస్ట్ భూముల నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 12ఎడ్ల బండ్లను అటవీ కార్యాలయానికి తరలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెరుపు దాడి నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా రాబడిన సమాచారం మేరకు తెల్లవారుజామున 5గంటలకు మెరుపు దాడి నిర్వహించిన అటవీ శాఖ అధికారులు. 6ఒంటెద్దు బండ్లు మరో 6 రెండెడ్ల బండ్లు అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.

విజయదశమి శుభాకాంక్షలు

తెలిపిన ఎమ్మెల్సీ పి.ఆర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : దుర్గా మాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ పోన్నపు రెడ్డి రామసుబ్బారెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గం ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజులు పాటు భక్తిశ్రద్ధలతో పూజిస్తారని పదవ రోజు దశమి తో విజయానికి సంకేతంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని అన్నారు. ఈ దసరా పండుగ రాష్ట్ర ప్రజానీకానికి ముఖ్యంగా జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలందరికీ వైఎస్ఆర్సిపి నాయకులకు మరియు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.